www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 22 | డిసెంబర్ | 2024
పేజీలు 8

## షా మాటల వెనుక మతోన్మాద కుట్ర



-రాజ్యాంగాన్ని మార్చే యత్నంలోనే బిజెపి : బాగం
-సిపిఐ ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

2 లో

## అర్హులైన పేదలందరికీ
# ఇందిరమ్మ ఇండ్లు



**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ప్రజాపక్షం/కల్లూరు:** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కల్లూరు లోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల మోడల్ గృహ నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ పేదవాడి చిరకాల కోరిక పక్కా గృహమని వాటికి ఇందిరమ్మ రాజ్యంలో మొదటి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో మొత్తం మొదటి విడత 4.50000 లక్షల ఇండ్లు ఇస్తున్నామని నియోజకవర్గానికి 3,500 మంజూరు చేస్తున్నామని 600 మండల కేంద్రాలలో నమూనా ప్రకారము ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ప్రజలకు చూపెడుతున్నామని పేర్కొన్నారు .ఇల్లు నిర్మాణానికి నాలుగు విడుదలగా ఐదు లక్షల లబ్ధిదారులు ఖాతాలో ఇబ్బందులు లేకుండా వేస్తున్నట్లు ఆయన వివరించారు. రాజకీయానికి

మిగతా 2లో..

# వ్యవసాయ రంగం పట్ల వివక్ష

-15 ఎకరాల వరకు రైతు భరోసా అందించండి
-నల్ల చట్టాల అమలు వ్యవసాయ రంగానికి ప్రమాదం
-తగ్గుతున్న సబ్సిడీలు
-శాసనసభలో సిపిఐ నేత కూనంనేని



**ప్రజాపక్షం/ఖమ్మం :** వ్యవసాయ రంగం పట్ల వివక్ష కొనసాగుతుందని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని శాసనసభలో సిపిఐ పక్షనేత కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. నూతన సాగు చట్టాలతో వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే ప్రయత్నం జరుగుతుందని ఆయన తెలిపారు. శనివారం శాసన సభలో రైతుభరోసాపై చర్చలో పాల్గొన్న కూనంనేని దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు జాతీయ స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా 60 శాతం ఉండేదని ఇప్పుడు 15 నుంచి 16 శాతానికి పడి పోయిందన్నారు. ఇప్పటికీ దేశ జనాభాలో 52 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నప్పటికీ అందుకు అనుగుణంగా పాలకులు వ్యవహరించడం లేదన్నారు. ఒకప్పుడు వ్యవసాయ రంగానికి 1.19 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే ఇప్పుడు దానిని కేవలం ఐదారు వేల కోట్లకు పరిమితం చేశారని కూనంనేని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకోకపోవడం వల్లే యేటా దేశంలో 640 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలు అత్యంత ప్రమాదకరమైనవని దేశంలోని సాగుభూమిని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఒక చట్టం చేశారని మరో చట్టం ద్వారా దేశీయ మార్కెట్లను కార్పొరేట్లకు అప్పగించి తద్వారా వ్యవసాయ ఉత్పత్తుల ధర నిర్ణయ అధికారాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే అవకాశం కల్పిస్తుందని ఆయన తెలిపారు. నిత్యావసర వస్తువుల చట్టాన్ని రద్దు చేయడం ద్వారా అపరిమిత నిల్వలు పెరిగి నిత్యావసర వస్తువుల కృత్రిమ కొరత ఏర్పడుతుందని ఇది ప్రమాదకరమన్నారు. ధరలు పెరిగి సామాన్యులు కొని తినలేని పరిస్థితి ఏర్పడుతుందని సాంబశివరావు తెలిపారు. రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ సబ్సిడీని కూడా ఎత్తి వేయాలని బిజెపి ప్రయత్నిస్తుందని దానిలో భాగంగానే విద్యుత్ రెగ్యులేటరి చట్టాన్ని తీసుకు వస్తుందని ఆయన

మిగతా 2లో..

## నగరంలో
# వరుస చోరీలు..!



-టూటౌన్‌లో పరిధిలో
70 తులాల బంగారం, అరకిలో వెండి మాయం
-సిసి కెమెరాలో నిందితుల కదలికల రికార్డు

**ప్రజాపక్షం/ఖమ్మం, క్రైం :** నగరంలోని వేరువేరు వన్‌టౌన్, టూటౌన్ పోలీసు స్టేషన్ల పరిధిలో వరుస చోరీలు చోటుచేసుకున్నాయి. ఈ చోరిలలో సుమారు కోటి రూపాయల విలువచేసే నగదు, వెండి, బంగారు అభరణలు చోరికి గురైనట్లు గుర్తించారు. పోలీసుల తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. నగరంలోని వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ముస్తాఫా నగర్ లుంబిని స్కూల్ ప్రాంతంలో నివాసముంటున్న చీదరాల శ్రీనివాసరావు ఇల్లెందు ఆర్టీసిలో కంట్రోలర్‌గా విధులు నిర్వహిస్తుండగా అతని భార్య మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. రోజూవారి విధినిర్వహణలో భాగంగా దంపతులు ఇరువురూ ఈ నెల 18 వ తేది ఉద్యోగానికి వెళ్లి 19న సాయంత్రం తిరిగి వచ్చారు. ఇంటికి వచ్చిన వారు వేసిన తాళం తీస్తుండగా

మిగతా 2లో..

## భారతదేశ నిర్మాణంలో
# కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకం





-వందేళ్ల సిపిఐ పండుగకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి
-ప్రతి నియోజకవర్గంలో భారీ బహిరంగ సభకు ప్రణాళిక
-సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా

**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** స్వతంత్ర పోరాటం నుంచి పురుడు పోసకున్న కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోసించిందని, స్వాతంత్ర్యం అనంతరం భారతదేవ నిర్మాణంలోను కీలక భూమిక పోషించిందని, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా అన్నారు. లక్ష్మీ దేవిపల్లి మండల పరిధిలోని దారా ఫంక్షన్ హాల్ నందు శనివారం జరిగిన కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీ దేవిపల్లి, సుజాతనగర్ మండలాల స్థాయి కార్యవర్గ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిపిఐది వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర అని, భారీ నీటిప్రాజెక్టుల నిర్మాణం, బ్యాంకుల విలీనం, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో సిపిఐ కీలకపాత్ర పోషించిందని, అదే క్రమంలో పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామగ్రామాన ఉత్సవాలు జరిపేందుకు కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. డిసెంబర్26న జిల్లావ్యాప్తంగా జెండావిష్కరణలో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో బస్తీల్లో పెద్ద ఎత్తున ఉత్సవాలు జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లాలని ఐదు నియోజకవర్గాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించబోతున్నామని, జిల్లాస్థాయి బహిరంగ సభ జనవరిలో ఐదు లక్షల మందితో నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఈ నెల30 నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగింపు సభ 2025 డిసెంబర 25న ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జిల్లా సమితి భ్యులు కంచర్ల జమలయ్య, జి.వీరస్వామి, కందుల భాస్కర్, రత్నకుమారి, ఫహీమ్, పాలమూరి శ్రీను, మాతంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

(మొదటిపేజీ తరువాయి)

అతీతంగా అనేక సామాజిక వర్గాలలో ఉన్న పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఉన్న వారిని వారందరికీ మంజూరు చేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50% సర్వే ఇందిరమ్మ ఇండ్ల పూర్తయినట్లు వారి వివరించారు. రాబోయే నాలుగు సంవత్సరాల లో 20 లక్షల ఇండ్లు నిర్మించి పేదలకు అందుబాటులోకి తెస్తామని వివరించారు. ప్రజా పాలనలో దాపరికం లేకుండా ప్రజలకు అన్ని విధాలుగా రాజకీయాలకు అతీతంగా ప్రజా పాలన లో ప్రజలందరికీ న్యాయం చేస్తామని అన్నారు. గతంలో నిర్మించిన 63% ఇండ్లు నాసిరకంగా ఉన్నాయని మరికొన్ని మొండి గోడలతో వెక్కిరిస్తున్నాయని అన్నారు. అసంపూర్తిగా వదిలేసిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ భూభారతి 2024 చట్టం ద్వారా ప్రతి ఒక్క ఎకరాకి ప్రతి ఒక్కరికి చట్టాన్ని ఏర్పాటు చేస్తున్నామని చట్టం పూర్తిగా అమలయేందుకు మరో రెండు నెలలు సమయం పడుతుందని అన్నారు. సాదాభైనామ ద్వారా 9 లక్షల దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరిస్తామని అన్నారు. కొత్త భూభారతి చట్టం అంటే ఆయనకు ఇష్టం లేదని అన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో అగ్నిగుండంగా కేసీఆర్, కేటీఆర్ మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. అదేవిధంగా ప్రతి ఎకరాకు త్వరలో భద్రత రాబోతుందని వివరించారు. ప్రజా పాలనలో ప్రజలకు అవసరమగు విధంగా పరిపాలన చేస్తుంటే అనవసరమైన రాద్ధాంతం చేస్తున్న ప్రతిపక్షమైన బి ఆర్ఎస్




ప్రభుత్వంపై మంత్రి పొంగులేటి విమర్శించారు. నెల రోజుల్లో కల్లూరును మున్సిపాలిటీగా చేస్తానని కల్లూరుకు పాలిటెక్నికల్ కళాశాల, డిగ్రీ కళాశాల మంజూరు చేస్తానని అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంను పాలేరు వలె చూసుకుంటూ మౌలిక వసతులు కల్పిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఎంపీ రామ సహాయం రామ్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ చైర్మన్ మువ్వా విజయబాబు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టా దయానంద్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, ఆర్డీవో రాజేంద్ర, తహశీల్దార్ పులి సాంబశివుడు, డి ఎల్ పి ఓ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్ రావు, ఆలకుంట నరసింహారావు, పలు శాఖల అధికారులు, అనధికారులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగం పట్ల వివక్ష

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. స్వామినాథన్, జైతిగోష్, హుడా లాంటి ఎన్ని కమిటీలు వేసినా రైతులకు ఏమాత్రం ఫలితం దక్కలేదన్నారు. పెట్టుబడి ఆధారంగా మద్దతు ధరను నిర్ణయించాలని అనేక సిఫారసులు చేసినా ఎక్కడ అమలు జరగడం లేదన్నారు. రైతుభరోసాకు సంబంధించి కూనంనేని మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్న రైతులకు భరోసా కాస్త ఊరటనిస్తుందని, పెట్టుబడికి ఊతగా నిలబడుతుందన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో వ్యవసాయేతర భూములకు కూడా రైతుబంధును వర్తింపజేశారని దీనితో సామాన్య రైతులకు దక్కాల్సిన ఫలితం సంపన్న వర్గాలకు దక్కిందని కూనంనేని తెలిపారు. 45 లక్షల ఎకరాల వ్యవసాయేతర భూమి ఉందని దానికి రైతుభరోసాను వర్తింపజేయకూడదన్నారు. ధరణి కారణంగా రాష్ట్రంలో మళ్లీ పెద్ద పెద్ద భూ కమతాలు వెలిశాయని దీనిపై కూడా పరిశీలన చేయాలని శాసనసభ దృష్టికి కూనంనేని తీసుకు వచ్చారు. 15 ఎకరాలకు పరిమితం చేయాలని 15 ఎకరాల వరకు ఉన్న రైతులకు మాత్రమే భరోసా అందించాలని సిపిఐ పార్టీ కోరుతుందని ఆయన శాసనసభలో తెలిపారు. వాస్తవ సాగుదారులకు మాత్రమే రైతుబంధు అందించాలని కూనంనేని ప్రభుత్వానికి సూచించారు. నాట్లు తెలియని నేతలు ఓట్ల వేటలో గెలిచి వ్యవసాయ రంగాన్ని ఖూనీ చేస్తున్నారని కనీసం వ్యవసాయ రంగం గురించి తెలుసుకునే ఆలోచన చేయకపోవడం రైతుకు శాపంగా మారిందని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ప్రపంచంలోనే వ్యవసాయ రంగానికి అతి తక్కువ సబ్సిడీ అందించే దేశంగా భారత్ ఉందని కేవలం మూడు శాతం మాత్రమే సబ్సిడీని అందిస్తున్నారని కూనంనేని తెలిపారు. వ్యవసాయ రంగం పట్ల నిర్లక్ష్యం వహించడం సరి కాదని అదే సమయంలో చిన్న, సన్నకారు రైతులు సాగు చేసుకుంటున అస్సైన్డ్ భూములు, దేవాదాయ, ధర్మాదాయ భూములు, అంబసత్రం భూములకు కూడా రైతుభరోసా వర్తింపజేయాలని కూనంనేని కోరారు.

# షా మాటల వెనుక మతోన్మాద కుట్ర

ప్రజాపక్షం/ఖమ్మం : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాటల వెనుక మతోన్మాద కుట్ర దాగి ఉందని భారత రాజ్యాంగ నిర్మాతను అందుకే అవమానించారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగానే ఈ తంతు జరిగిందని ఆయన తెలిపారు. పార్లమెంటులో అంబేద్కర్‌ను నిందిస్తూ అమిత్‌షా మాట్లాడిన మాటలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సిపిఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి స్థానిక బైపాస్ రోడ్డులో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలని, బిజెపి మతోన్మాదం నశించాలని నినదించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ బిజెపి మొదటి నుంచి భారత రాజ్యాంగాన్ని మార్పు చేయాలని ప్రయత్నిస్తుందని అందులో భాగంగానే భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. భారత రాజ్యాంగాన్ని ఏనాడు గౌరవించని ఆర్ఎస్ఎస్, బిజెపి ఇప్పుడు ఏకంగా రాజ్యాంగాన్ని మార్చడం నియంత పాలన వైపు అడుగులేస్తుందన్నారు. జమిలి ఎన్నికల ప్రతిపాదన అమిత్ షా మాటలు బిజెపి ధోరణికి అద్దం పడుతున్నాయన్నారు. రాజ్యాంగ విలువలకు తిలోదకాలిచ్చి శాశ్వతంగా భారతదేశాన్ని పరిపాలించాలన్న ఆలోచనలో బిజెపి ఉందని, బిజెపి ఆటలు సాగనివ్వబోమని హేమంతరావు హెచ్చరించారు. హోం శాఖ మంత్రి అమిత్ షాకు కేంద్ర మంత్రి వర్గంలో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. జమిలి ఎన్నికలు ఈ దేశ సార్వభౌమత్వానికి ప్రజాస్వామ్యానికి అతిపెద్ద ముప్పుగా పరిణ



మించనున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే దేశ ప్రజల మధ్య విభజన తీసుకొచ్చి మెజార్టీ, మైనార్టీ మతాల ప్రాతిపదికన రాజకీయ లబ్ధి పొందెందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ఒకసారి రాముడు, మరోసారి మతం ఇలా ఏదో ఒక వాదాన్ని ముందుకు తెచ్చి లబ్ధి పొందుతుందన్నారు. అమిత్ షాను సమర్థిస్తున్న ప్రధాని మోడీ కూడా రాజ్యాంగ ద్రోహిగానే పరిగణించాల్సి వస్తుందని హేమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి , రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మిడికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ప్రజా సంఘాల బాధ్యులు తాటి నిర్మల, ఇటికాల రామకృష్ణ, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఎస్‌కె సైదా, యడ్లపల్లి శంకరయ్య, శివ, సురేందర్, మల్లికార్జున్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# 26న ఖమ్మంలో సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి : బాగం



ప్రజాపక్షం/చింతకాని : డిసెంబర్26న సీపీఐ శతజయంతి సందర్భంగా ఖమ్మం నగరంలో నిర్వహించే భారీ ప్రదర్శనలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ జాతీయసమితి సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు.శుక్రవారం రాత్రి కొదుమూరు గ్రామంలో రాఘవాపురం,కొదుమూరు,వందనం గ్రామ శాఖల సహావేశం కూచిపుడి రవి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో భాగం హేమంతరావు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగాఈ నెల 26న ఖమ్మంలో భారీ ప్రదర్శన ,రెడ్‌షర్ట్ వాలింటర్ల కవాతు,బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.పార్టీ శత వసంతాల సందర్భంగా అన్ని గ్రామల్లో పతాకావిష్కరణ తో పాటు పార్టీ గత చరిత్రను ,పార్టీ సాధించిన పోరాట విజయాలను నేటి తరాలకు తెలియజేయాలన్నారు.ఈ నెల 30న శతజయంతి రాష్ట్ర స్థాయి ప్రారంభ సభ నల్గొండలో జరుగుతందని ఈ సభకు మండల పార్టీ కార్యవర్గం తప్పకుండా హాజరావాలన్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ స్థానిక సమరానికి సిద్ధమవ్వాలని కోరారు. 26న జరిగే ప్రదర్శనకు మండలం నుంచి 500మందికి తగ్గకుండా తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి,పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జున రావు, పార్టీ జిల్లా సమితి సభ్యులు కూచిపుడి రవి,అబ్బూరా మహేష్,నాయకులుకొల్లి సీతయ్య,అమర్లపుడి వెంకన్న చలమల అనిల్,చిట్టి మోదు కొండలు, సాయి, మధు, కూచిపుడి వెంకటేశ్వర్లు నారపోగు శ్రీను,ధనలక్ష్మి , పుల్లమ్మ, నక్కనబోయిన శ్రీను, ఉపేందర్, గోవిందావు, కనకయ్య, రవి, వసంతరావు పాల్గొన్నారు.

# నగరంలో వరుస చోరీలు..!

(మొదటిపేజీ తరువాయి)

గొళ్లెం విరిగి ఉండటంతో ఆనుమానంతో లోనికివెళ్లి పరిశీలించగా బీరువా తెరిచిఉండటంతో చోరిజరిగినట్లు గుర్తించారు. పరిసరాలను పరిశీలించి చుట్టు పక్కల వారిని ఆరా తీయగా ఫలితంలేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. సీఐ ఉదయ్‌కుమార్ ఆదేశాల మేరకు వన్ టౌన్ ఎస్సై నాగేశ్వరరావు ఘటనాస్థలానికి చేరుకుని విచారించగా 1లక్ష 95 వేల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలు చోరి జరిగినట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు శనివారం కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

### టూటౌన్‌లో పరిధిలో 70 తులాల బంగారం, అరకిలో వెండి మాయం

టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ద్వారకా నగర్ ఎస్ఆర్‌సీ టవర్స్‌లో జరిగిన మరో చోరిలో భారీగా నగదు, ఆభరణాలు దొంగల పాలైనట్లు పోలీసులు గుర్తించారు. బాధితులు, టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సత్తుపల్లి కిష్టారం సింగరేణిలో హెడ్ ఓవర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న లకావత్ దేవదాసు ఖమ్మం ద్వారకానగర్ లోని ఎస్ఆర్‌సీ టవర్స్‌లో నాలుగవ అంతస్తులో నివాసం ఉంటున్నారు. దేవదాసు విధినిర్వహణలో బాగంగా శుక్రవారం కిష్టారం వెళ్లాగా ఆయన భార్య అనారోగ్యంతో బాధపడుతూ బంధువుల ఇంటికి వెళ్లింది. శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి అపార్టుమెంటులోకి ప్రవేశించాడు. నాలుగవ అంతస్తులో ఉన్న దేవదాసు ఇంటి వద్దకు వెళ్లి వెంటతెచ్చుకున్న ఇనుపరాడ్‌తో తాళం పగులకొట్టి లోనికి ప్రవేశించాడు. బీరువాతెరిచి లోన ఉన్న సుమారు 70 తులాల బంగారం, అరకిలో వెండి, 1లక్ష 25 వేల రూపాయల నగదు దొంగిలించి అక్కడే ఉన్న చేతికర్రలో సొత్తును మూట కట్టి ఎవరికి అనుమానం రాకుండా పారారైయ్యాడు. ఇంత జరిగిన వాచ్‌మెన్, పరిసరాల వారు గమనించలేదు. విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చిన దేవదాసు ఇంటి తాళం పగుల కొట్టి ఉండటంతో లోనికి వెళ్లిచూడగా బీరువా తెరిచి ఉండటం, నగదు, ఆభరణాలు కనిపించకపోవడంతో చోరి జరిగినట్లు గుర్తించి చుట్టు పక్కల వారికి తెలిపాడు. వాచ్‌మెన్‌ను ఆరాతీసి సీసీకెమోరా పుటేజీలు పరిశీలించగా నిందితుడు తాళం పగలగొట్టడం దృశ్యలు రికార్ట్ అయి కనిపించాయి. వీటి ఆధారంగా టూటౌన్ పోలీసులకు భాదితుడు శనివారం ఫిర్యాదు చేశాడు. సిఐ బాలకృష్ణ అదేశాల మేరకు ఎస్సై, సిబ్బంది చోరి జరిగిన ఇంటికి చేరుకుని పరిశీలించి ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా తన సోత్తతో పాటు శుభకార్యాల కోసం తన బంధువుల ఆభరణాలు కొనుగోలు చేసి తన వద్ద దాచుకున్నారని వాటిని సైతం దొంగలు ఎత్తుకెళ్లారని బాధితుడు దేవదాసు విలేకరుల ఎదుట వాపోయ్యాడు. ఈ చోరిలో సుమారు 70 లక్షల విలువ చేసే వివిధ రకాల బంగారు ఆభరణాలు, 35 వేల రూపాయల విలువ చేసే వెండి ఆభరణాలు లక్షపాతికవేల రూపాయల నగదు చోరికి గురైనట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. మరోపక్క గత రెండు రోజులుగా నగరంలో గుర్తుతెలియని వ్యక్తులు కదరికలను గమనిస్తున్నామని పోలీసులు అంటున్నారు. ద్విచక్రవాహనంపై ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు వారే ఈచోరీలకు పాల్పడిఉంటారని పోలీసులు బావిస్తున్నారు. నగరంలోని సిసి కెమోరాలను పరిశీలిస్తున్నామని నిందితులను త్వరలో పట్టుకుంటామని అంటున్నారు. ఇప్పటికే రెండు బృందాలుగా వీడి గాలింపులు ముమ్మరం చేసినట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పక్కాగా నిర్వహించాలి

## డీపీఓ ఆశాలత

ప్రజాపక్షం/చింతకాని : ఇందిరమ్మ ఇండ్ల సర్వే పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అధికారులకు సూచించారు. చింతకాని మండలం నాగులవంచలో సర్వేతీరును ఆమె శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా నాగులవంచలో ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకోవండతో వారి వివ



రాలు ఆన్‌లైన్ చేసేందుకు పంచాయతీ కార్యదర్శితో పాటు మరో ముగ్గురికి లాగిన్లు ఇచ్చినట్లు ఆమె తెలిపారు.సర్వే పగడ్బందీగా త్వరితగిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఫిరోజ్ కౌసర్,పంచాయతీ కార్యదర్శి చిరంజీవి పాల్గొన్నారు.

# సిపిఐ గ్రామాలు.. ఎరుపురంగును పులుముకోవాలి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** భారత కమ్యూనిస్టు (సిపిఐ) పార్టీ శతవసంతాల వేడుకలు ఉట్టిపడేలా...సిపిఐ గ్రామాలు ఎరుపు రంగును పులుముకోవాలని, ఆ పార్టీ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ అన్నారు. శనివారం ఖమ్మంరూరల్ మండలంలోని ఏదులాపురం గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో శాఖ సమావేశాన్ని దొంతగాని వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈనెల 26న ఖమ్మం నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో వేడుకలు ఉదయం 11గంటలకు ప్రారంభం కానున్నాయన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ ఎర్రని పండుగను మరింత ఎరుపెక్కేలా గ్రామాల్లో ఎర్రని తోరణాలతో అలంకరించుకోవాలని సిపిఐ శాఖలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, ఐఎఎల్ జాతీయసమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, మండల పార్టీ నాయకులు వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, గణపారపు నాగయ్య, మిడకంటి పెద్ద వెంకట్‌రెడ్డి, నారపాటి రవికుమార్, ప్రజానాట్యమండలి నాయకులు ఆరెంపుల సతీష్, నంద్యాల నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, గణపరపు ఉపేందర్, మామిడాల కిరణ్, పొన్నెకంటి అఖిల్, ఆటోయూనియన్ నాయకులు మేళ్లచెర్వు గువరయ్య, ‌వరయ్య శ్రీను, బద్దల మల్లయ్య, పొన్నెకంటి చక్రవర్తి , నాయకులు పొన్నెకంటి రామకృష్ణ, నారపాటి రామారావు, మేళ్లచెర్వు రవి, సాయి, తేలూరి రామస్వామి, మేళ్లచెర్వు పెద్ద లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో గణిత శాస్త్ర దినోత్సవం




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో శనివారం గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రైమరీ ఫౌండేషన్, ఇంపాక్ట్ విభాగాల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. గత నాలుగు రోజులుగా గణిత శాస్త్రానికి సంబంధించిన వ్యాస రచన, ఉపన్యాసాలు, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. క్విజ్, వ్యాస రచన, ఇతర అంశాలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మ్యాథ్స్ ఫెస్ట్‌లో భాగంగా మ్యాథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కృష్ణవేణి కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు రాంబాబు, నవీన్ ప్రదర్శనలో న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, కృష్ణవేణి త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, సిఆర్‌వో కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞలో గణిత దినోత్సవం




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, నీలిమలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మ్యాథ్స్ ఫెస్ట్ నిర్వహించారు. విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్, మ్యాథ్స్ ఎక్స్‌పో, క్విజ్, గణిత శాస్త్రానికి సంబంధించిన నమూనాలను ప్రదర్శించారు. గణిత శాస్త్రానికి సంబంధించి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్‌లో అసాధారణంగా దాగి ఉన్న అంతర్ దృష్టి అతన్ని ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తగా నిలబెట్టిందన్నారు. ఏ గణిత సూత్రాన్ని నిరూపణాలు లేకుండా ఆయన ఆవిష్కరించలేదన్నారు. 1729 సంఖ్య ప్రాధాన్యతను, గణిత సామర్థ్యాల గురించి విద్యార్థులకు వివరించారు. గణితం లేకుండా మన జీవితాలను ఊహించుకోవడం అనేది ఓడ ఉన్న ప్రయాణం లేని నావ లాంటిదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్‌కిడ్జ్‌లో ఇన్‌స్పైర్ 2024

**-వెల్లివిరిసిన చిన్నారుల సృజనాత్మకత**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో ఇన్‌స్పైర్ 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. అణువు నుంచి అంతరిక్షం దాకా ఎగ్జిబిట్స్ ప్రదర్శించి చిన్నారులు తమ సృజనాత్మకతను చాటుకున్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన ఇన్‌స్పైర్ 2024ను ముఖ్య అతిథిగా డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కళావతిబాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇటువంటి ఎక్స్‌పోలు దోహదపడతాయన్నారు. ఈ ఎక్స్‌పోలో విద్యార్థులు అన్ని రకాల వైజ్ఞానిక అంశాలలో నమూనాలను తయారు చేసి వారిలోని మేధస్సును తెలియజేశారన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించిన యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక, వైజ్ఞానిక, ఒలింపియాడ్, మహనీయుల పర్వదినాలు, స్కూల్ డే, ఇన్‌స్పైర్ వంటి కార్యక్రమాలతో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. ఇన్‌స్పైర్‌లో 200లకు పైగా ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. అంతరిక్షయానం, పర్యావరణ పరిరక్షణ, సోలార్ ఎనర్జీ, ఆహారం, రవాణా రంగం, సౌర కుటుంబం, దేవాలయాలు, మానవ శరీరక వ్యవస్థ, అంతర్భాగాలు, వ్యవసాయం తదితర అంశాలలో పలు ఎగ్జిబిట్స్‌ను విద్యార్థులు రూపొందించి ప్రదర్శించారు. ఈ ఇన్‌స్పైర్‌లో ప్రధానంగా చిన్నారి లౌక్య కోల్‌మైన్స్, అభయ్‌కృష్ణ, హైడ్రాలిక్ బ్రిడ్జ్, కీర్తన అయోధ్య రామమందిరం, మనీష్ శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థను, నిరూప హార్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వ్యవస్థను, ఆధ్య హెరిటేజ్ ఆఫ్ హైదరాబాద్, ప్రణిత వాయు కాలుష్యం, దియా ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థను, ఉత్కర్ష్ సోలార్ వ్యవస్థను, దీపక్ లేయర్స్, సాయిల్స్, మోక్షిత్ కృష్ణ స్టేట్ అండ్ క్యాపిటల్స్, దక్ష్ స్మార్ట్ సిటీస్, హేయాన్స్ స్మార్ట్ విలేజస్, ప్రజ్ఞ గ్యాస్ లీకేజీ, దిత్య శివన్య క్లైమెట్ చేంజ్ వ్యవస్థకు సంబంధించి ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఎల్‌కెజి నుంచి మొదలుకుని ఐదవ తరగతి విద్యార్థుల వరకు సైన్స్ నమూనాలు తయారు చేశారు. ఇన్‌స్పైర్ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై సందర్శించి విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్‌లో నేషనల్ మ్యాథ్స్ డే




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని శ్రీ నగర్ కాలనీలో గల రెజొనెన్స్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి లు మాట్లాడుతూ విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ గొప్పతనాన్ని, వారి పరిశోధనలను తెలియజేశారు. శ్రీనివాస రామానుజన్ తన మేధాస్సుతో భారతదేశ కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మేధావి అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు గణితం పట్ల అభిరుచిని, ఆసక్తిని పెంపొందిస్తూ నూతన ఆవిష్కరణల వైపు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మ్యాథ్స్‌పై పట్టు సాధిస్తే ఇతర సబ్జెక్టులను తేలికగా నేర్చుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు గణిత ప్రాజెక్టులు, మోడల్స్, చార్ట్స్, ఫజిల్స్ ప్రదర్శించారు. క్విజ్, ఫజిల్స్ వంటి పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిశ సీతారత్నం ట్రస్టు సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/తల్లాడ :** విద్యారంగ అభివృద్ధికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి ఎన్. దామోదర్‌ప్రసాద్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని అన్నారుగూడెం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాలకు 15 కుర్చీలను హెచ్‌ఎంకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు, ఆరోగ్య కేంద్రాలకు చేయూతనందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు చదువులో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు నందిస్తున్నారని ఇది ఎంతో హర్షణీయమన్నారు. చేయూతనందుకున్న వారు ఉన్నత శిఖరాలను అధిరోహించిన తర్వాత తమ వంతుగా ఇతరులకు సహాయపడాలన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు బాధ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి మహంకాళి సరోజిని, ఉపాధ్యాయులు సిహెచ్ గిరిజారాణి, బి. శారదాదేవి, పి. సనత్‌కుమార్, ఎస్. రామారావు, ఎస్‌కె లాల్ సయ్యద్, డి. రత్నకుమారి, విద్యాధర్, ఇమ్మానియేల్ రాజు, గోపాలరావు, రామకృష్ణ స్వామి, మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదర్శలో ఘనంగా యోగా దినోత్సవం



**ప్రజాపక్షం/చింతకాని :** ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగులవంచ శ్రీఆదర్శ విద్యాలయంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.యోగా ప్రాముఖ్యత,యోగా వల్ల కలిగే ప్రయోజనాలను పాఠశాల కరస్పాండెంట్ బోడేపుడి కిరణ్‌కుమార్ విద్యార్దులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్దులచే యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు రేణుక, శ్రీనివాస్, గోపీచంద్, పార్వతి, ప్రశాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** ఈ నెల 26తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం పిలుపునిచ్చారు. శనివారం అశ్వారావుపేటలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా అశ్వారావుపేటలో జరిగే ర్యాలీ, భారీ బహిరంగ సభలో సిపిఐ పార్టీ శ్రేణులు, నాయకులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, మహిళా సంఘం నాయకులు సత్యవతి, రోజ్వానా, శ్రావణి, రోహిణి, ఎఐటీయూసి నాయకులు పఠాన్, జలాల్, జోసెఫ్, రాజు, అబ్బాస్, బలరాం, చెన్నారావు, సిపిఐ సోషల్ మీడియా ఇన్‌చార్జి నూకవరపు విజయ్‌కాంత్ తదదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ తల్లాడ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జగన్ అభిమానులు షేక్.యాకుబ్‌పాషా, గోవిందు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందు నర్సింహారావు, రాగం రమణ, కోసూరి రామారావు, ఇండ్ల సురేష్, కొంగల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శివకృష్ణ ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**ప్రజాపక్షం/కామేపల్లి:** దివ్యాంగుడైన పూజల శివకృష్ణ పిహెచ్‌డితో పాటు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తద్వారా అందరికీ మార్గదర్శకుడు కావాలని మండల తహసీల్దార్ సిహెచ్ సుధాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రానికి కామేపల్లి శాఖ గ్రంథాలయంలో ఇటీవల బయాలటీలో డాక్టరేట్ సాధించిన పూజల శివకృష్ణను గ్రంథాల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన తహసీల్దార్ సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ పేదరికంలో ఉంటూ దివ్యాంగుడైనప్పటికీ కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు స్థానికులు ప్రోత్సాహంతో అన్నిటినీ అధిగమించి తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించడం ఎంతో అభినందనీయమని అలాగే మనుముందు కూడా తను అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రకియన్ లలితకుమారి, జర్నలిస్ట్, సామాజికవేత్త చిరుమల రమేష్, గ్రామస్తులు పోలూరి రామచంద్రయ్య, దీవెల నరసింహారావు, సాంబశివరావు, ఆళ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు కాంచి క్షేత్రంలో భగవన్నామ సంకీర్తన



**ప్రజాపక్షం/కామేపల్లి:** శ్రీఅవధూతేంద్ర భక్త మండలి ఆధ్వర్యంలో తమిళనాడులోని కాంచీపురం క్షేత్రంలోని శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి పీఠం నందు హరే రామ నామ సంకీర్తన సప్తాహం శనివారం నుండి ప్రారంభమైనాయి. స్థానిక పక్క మండల ఆధ్వర్యంలో అయోధ్య మధురామాయ కాశీ కాంచి అవంతిక ద్వారావతి చేయవా సప్తాయిచే మోక్షదాయక అను సప్త మోక్షపురులలో హరే రామ నామ సంకీర్తన చేసేందుకు భక్తమండలి పూనుకుంది. దీనిలో భాగంగా ద్వారక మధుర హరిద్వార్ ఉజ్జయినిలలో సప్తహాలు పూర్తి చేసుకొని నేడు అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కంచి క్షేత్రంలో శంకరమఠం నందు హరే రామ సప్తాహం ప్రారంభించారు. ఇలాంటి మహత్తర కార్యక్రమంలో సుమారు60 మందికి పైగా భక్త మండల సభ్యులు పాల్గొనటం గ్రామస్తులు చేసుకున్న పుణ్యంగా భావిస్తున్నారు. ఈకార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షులు గోట్టుపర్తి శివాజీ, మాతాజీ కేశగాని నాగేష్, జక్కుల మనోజ్‌తో పాటు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన నూకల రంగారావు



**ప్రజాపక్షం/పాల్వంచ:** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని హైదరాబాద్‌లోని వారి నివాసంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు కలిసి కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత వ్యవహారాలపై చర్చించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు అమలు తీరు పర్యవేక్షించడం కోసం కొత్తగూడెం నియోజకవర్గానికి ఇంఛార్జ్‌ను నియమించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరు శాతం ఫలితాలు సాధిస్తామని నూకల రంగారావు మహేష్ కుమార్ గౌడ్‌కి తెలిపారు. అదే విధంగా టీపీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తల మీద పెట్టిన అక్రమ కేసులు త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి కేసులు ఎత్తి వేయడానికి కృషి చేస్తానని, త్వరలో జిల్లా పర్యటనకు వస్తానని హామీ ఇచ్చారని నూకల రంగారావు తెలిపారు.

## ఉచిత యోగ ధ్యాన శిక్షణ తరగతులు



**ప్రజాపక్షం/పెనుబల్లి:** అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ సందర్భంగా పెనుబల్లి మండల కేంద్రంలో 19, 20, 21 తేదీలలో 3 రోజులు ఉచిత యోగ ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నేమ్ సమస్థ సత్తుపల్లి వారు పెనుబల్లి మండలం కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో యోగ, ధ్యాన శిక్షణ తరగతులు శ్రీ రామచంద్ర మిషన్ సభ్యులు అవగాహన కల్పించారు. ఆదియోగి పరమేశ్వరం యోగ అకాడమీ గురువు రామకృష్ణ యోగభ్యాసలు, ప్రాణాయమాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ, ధ్యానం భారతీయ సంస్కృతిలో భాగమని అన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు యోగా నిదర్శనమని అన్నారు. శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ సమస్త సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎన్ వి. రమణ, శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, సుస్మిత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిపై బండరాయితో దాడి


**-నగదు బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన దుండగులు**
**-దుండగుల కోసం అన్ని కోణాల్లో అన్వేషిస్తున్న పోలీసులు**
**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసిపి తిరుపతిరెడ్డి**





**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలపై గుర్తుతెలియని దుండగులు బండరాయితో దాడి చేసి మెడలో ఉన్న బంగారు గొలుసు 10.000 వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న ఆరెంపల వెంకమ్మ 72 వృద్ధురాలు పై దాడి చేసి మొఖంపై బండరాయితో కొట్టి మెడలో ఉన్న బంగారు గొలుసు దిండు కింద ఉన్న 10,000 రూపాయల నగదును ఇద్దరు వ్యక్తులు తీసుకెళ్లినట్లు తెలిపారు. ఉదయం లేచి వృద్ధురాలు పక్కనే ఉన్న చామకూరి శ్రీనివాస్ అనే వ్యక్తికి సమాచారం ఇవ్వగా ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ సమాచారం ఇచ్చారు. వెంటనే ఎస్సై కూచిపూడి జగదీష్ తన సిబ్బందితో వెంకమ్మ నివాసాన్ని పరిశీలించి కూసుమంచి సర్కిల్ సిఐ సంజీవ్ కి ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డికి సమాచారం ఇవ్వగా వారు క్లోజ్ టీం పోలీస్ జాగిలాలతో వచ్చి జరిగిన చోరీ తీరును పరిశీలించి ఆమెను చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు. గ్రామంలో అన్ని కోణాల్లో పోలీసులు అన్వేషిస్తున్నారు ఎట్టి పరిస్థితుల్లో నింధితులను గుర్తించేందుకు గ్రామంలోని సీసీ కెమెరాలు పరిశీలించారు. ఇదే తరహాలో తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కొండబాల బాబురావు వ్యవసాయ క్షేత్రంలో ఉండగా మాస్కులు ధరించి చంపుతామని బెదిరించి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. అది మరవక ముందే గత రెండు నెలల క్రితం ఎద్దుల చెరువు గ్రామంలో వృద్ధురాలకు విద్యుత్ షాక్ ఇచ్చి మెడలో బంగారు గొలుసును తీసుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది కానీ ఆ వద్దురాలపై దాడి చేసింది. పరిసర ప్రాంతాల వ్యక్తులని గుర్తించారు కానీ ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతుంటే వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తే పూర్తి వివరాలు వస్తాయని స్థానికులు భావిస్తున్నారు. గడిచిన రెండు సంవత్సరాల్లో వరుస సంఘటనలతో తిరుమలాయపాలెం మండల ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై కూచిపూడి జగదీష్ దోపిడీలకు పాల్పడుతున్న వారిని గుర్తించి రిమాండ్ పంపించారు. ఆయన దుండగులు దోపిడీలకు పాల్పడుతుంటే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దోపిడీలకు పాల్పడుతున్న వారిని కట్టడి చేయాలంటే గతంలో చోరీలకు పాల్పడిన వ్యక్తుల్ని విచారించి కఠిన చర్యలు తీసుకుంటే ఖచ్చితంగా బయటపడతారని స్థానికులు భావిస్తున్నారు. ఆరెంపల వెంకమ్మకు ఇద్దరు కుమారులు ఉండగా వారు ఖమ్మం నగరంలో నివాసం ఉంటున్నారు.

## పంచాయితీ ఎన్నికల నిబంధనలు యధాతథం..!




**ప్రజాపక్షం/మణుగూరు:** ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధన తెలంగాణలో కొనసాగనుంది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రి మండలి తిరస్కరించింది. పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీ రాజ్ ను ఆదేశించింది. దీంతో శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులో దీనికి సవరణ చేయలేదు. ఇతర అంశాలతో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టగా సభ ఆమోదం తెలిపింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి రాష్ట్రంలో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు పురపాలక, పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చట్టం చేశారు. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ పై అవగాహన పెరిగినందుకు పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. దీనికి కొందరు మంత్రులు హామీ ఇచ్చారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ..చట్టసవరణ ప్రతిపాదనల్లో ఈ అంశాన్ని చేర్చి మంత్రిమండలి ఆమోదానికి పెట్టింది. దీనికి మంత్రిమండలి అనుమతించలేదు. తెలంగాణలో సంతానోత్పత్తి రేటు పై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో ఈ ప్రతిపాదనను నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ ఒక్కటి మినహా మిగిలిన అన్ని ప్రతిపాదనలను మంత్రిమండలి ఆమోదించింది. దీనికి అనుగుణంగా చట్టసవరణ బిల్లును రూపొందించి పంచాయతీరాజ్ శాఖ బిల్లును ప్రవేశపెట్టింది. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తులకు ఈ ప్రకటనతో నిరాశే మిగిలినట్లయింది. గ్రామీణ స్థాయిలో పోటీ చేసే వారికి కనీస విద్యా అర్హతలైనా పాటిస్తే చట్టాల అమలు పై అవగాహన ఉండేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తుల్లో నిరాశే మిగిలింది. స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కనీస విద్యార్హత ప్రకటిస్తే చట్టాల పట్ల విధుల పట్ల కనీస అవగాహన ఉంటుందని కొందరి అభిప్రాయం.

## టీచర్లు లేరని నిరసన వ్యక్తం చేసిన కస్తూరిభా గాంధీ విద్యార్థులు




**-విద్యార్థులకు మద్దతుగా నిలిచిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**
**-సమ్మె చేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయుల డిమాండ్లు న్యాయమే..**
**-ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా**
**-ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గూగులోతు వంశి**

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక పాఠశాల విద్యార్థులకు విద్యను బోధించే ఉపాధ్యాయులు పదవ తారీకు నుండి సమ్మెలో ఉండడం వల్ల విద్యార్థులకు ఎలాంటి తరగతులు జరగడం లేదని పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడం వల్ల విద్యార్థులు అయోమయంలో ఉన్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి షేక్ చాంద్ పాషా అన్నారు. అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత 12 రోజులగా ఉపాధ్యాయులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకుండా ఇక్కడ 6 వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులు చదువుకుంటున్నారని, కొన్ని రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ పదవ తరగతి పరీక్షలు షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని, ఈ సమయంలో ఉపాధ్యాయులు లేకపోతే విద్యార్థిగా చదువుకుంటారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కేజీబీపీ ఉపాధ్యాయుల డిమాండ్స్ నాయమైనవే అని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయుల మరియు విద్యల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వంశి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు అనిల్, బాలాజీ, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి

**- వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయాలి**
**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి**




**ప్రజాపక్షం/భద్రాచలం :** ఈనెల 26న లక్ష మందితో నల్గొండలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభను జయప్రథం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. చర్ల పార్టీ కార్యాలయంలో శనివారం నూపా తిరుపతి అధ్యక్షతన చర్ల మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడుతారని చెప్పారు. బహిరంగ సభకు భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా తరలిరావాలన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాలను వాడ వాడలా ఘనంగా నిర్వహించాలని, ఇందులో భాగంగా ఎర్రజెండాలు పెద్ద ఎత్తున ఎగురవేయాలని చెప్పారు. దేశంలో వందేల్లు గల ఏకైక పార్టీ సిపిఐ అని, తొలినాళ్ల నుండి పేదప్రజల పక్షాన పోరాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ పీడత ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడిన పార్టీ అన్నారు. వేలాది మంది ప్రాణ తర్పణం చేశారని, తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్వహించి లక్షలాది మందికి భూమిని పంచిన చరిత్ర సిపిఐది అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, చర్ల మండల కార్యదర్శి నూపా పోతయ్య, సీనియర్ నాయకులు పాలంచ రామారావు, నానిపల్లి భద్రం, పొడియం ఆదిలక్ష్మి, మల్లం నాగేశ్వరరావు, ఉప్పులూరి నాగరాజు, చల్లా లక్ష్మి నారాయణమ, కోటి ముత్యాలరావు, కాకర్ల అనసూయ, మోట్ట ఆదిలక్ష్మి, మునిగెల రామారావు, పద్దం రాజు, కుంజా లక్ష్మయ్య, రామయ్య, మడకం శ్రీను, నూపా రాము, మాడివి దేవయ్య, మాడివి బాలరాజు, పొడియం సీతయ్య, వర్షిక, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి విధులు సజావుగా నిర్వహించాలి : ఆర్‌డిఓ




**ప్రజాపక్షం/భద్రాచలం :** ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా అప్పగించిన విధులు అధికారులంతా సమన్వయంతో నిర్వహించాలని ఆర్‌డిఓ దామోదర్ రావు అన్నారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి లోటు పాట్లు మహోత్సవాల విజయవంతానికి కృషి చేయాలన్నారు. పోలీసు, ఆర్డిఓ సమన్వయతో బందోబస్తు నిర్వహణ ఏర్పాట్లు చర్చించామని, ఇప్పటికో హోటళ్లు, లాడ్జీల యజమానులతో సమావేశం నిర్వహించామని చెప్పారు. ఆలయ పరిసరాల్లో సిసి టీవీల ఏర్పాటు పనులు ప్రారంభించాలని, భద్రాచలం, పర్ణశాల దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరిచాలని సూచించారు.తెప్పోత్సవం జరిగే హంస వాహనాన్ని తనిఖీ చేసి నివేదికలు ఇవ్వాలని, భక్తులు కార్యక్రమాలు వీక్షించేందుకు ఎల్ఇడి టీవీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించాలని, సెక్టార్ల వారీగా నియమితులైన ప్రత్యేకాధికారులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాచార కేంద్రాలు, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక బస్సుసర్వీసులు నడపాలన్నారు. ఉత్సావాలతో పాటు పర్యాటక కేంద్రంగా పనులు ముందుకు సాగున్నందున గ్రామస్థాయిలో కళారూపాల ప్రదర్శనలు చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు,గిరిజన వంటకాలు అందరూ మెచ్చేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. భద్రాచలాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి పరిచేందుకు గానూ గిరిజన మ్యూజియం, బొజ్జిగుప్ప, నారాయణరావుపేట గ్రామాలను పర్యటకు సందర్శించి గిరిజనుల సాంప్రదాయ కట్టడాలు, పర్యాటకులు ఆహ్లాద కరంగా గడిపేందుకు సాంప్రదాయమైన ఇండ్లు. కిన్నెరసానిలో పుట్టి ప్రయాణం, కాటేజీల పనులు జరుగుతున్నందున అంతా సమన్వయంతో పనిచేసి భక్తులు పర్యాటక ప్రదేశాలను సందర్శించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏఎస్‌పి రవీంధర్ రెడ్డి, దేవస్థానం ఇఓ రమాదేవి, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడలు




**-విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని నింపిన స్టేట్ మీట్**
**-మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు**



**ప్రజాపక్షం/పాల్వంచ:** పాల్వంచ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల(సిఓఈ)లో గత మూడు రోజులుగా నిర్వహించిన స్టేట్ స్పోర్ట్స్ మీట్ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపింది. ఈనెల 19న ప్రారంభమైన ఈ క్రీడలు 21వ తేదీ శనివారంతో ముగిశాయి. చివరి రోజు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ పివియన్ పాపారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత చూస్తుంటే నా బాల్యం గుర్తుకొస్తుందన్నారు. క్రీడలు మానసికోల్లాసాన్ని, శారీరక ధృఢత్వాన్ని ఇస్తాయన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనడమే ఒకరకంగా గెలుపొందడమని విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. అయినా గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా పోటీలో క్రీడా స్ఫూర్తితోపాల్గొని విజయంకోసం తపించడంఅభినందనీయమన్నారు...

**చదువు-క్రీడలు జోడెడ్ల లాంటివి...**
**సంక్షేమ గురుకులాల ఓఎస్డీ వివేకానంద**

రైలు పట్టాలలా జోడేదెలవంటివి క్రీడలు, చదువులు అని సంక్షేమ గురుకులాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఓఎస్డీ వివేకానంద అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు కూడా అత్యంత అవసరమైనవిగా భావించాలని ఈసందర్భంగా విద్యార్థులకు ఉద్బోదించారు. కార్యక్రమంలో ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గత నాలుగు రోజులుగా నిర్వహించిన పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం అండర్ 14 అండర్ 17 అండర్ 19 మూడు విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు, ఓఎస్డి కె వివేకానంద, మల్టీ జోనల్ ఆఫీసర్ కాంపాటి అలివేలు, జోనల్ ఆఫీసర్స్ కొప్పుల స్వరూపరాణి, విద్యారాణి, స్థానిక ప్రిన్సిపాల్ పివియన్ పాపారావు, ఖమ్మం డిసిఓ రాజ్యలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ అన్వేష్, యన్ నాగేశ్వరరావు, సీనియర్ ప్రిన్సిపల్స్ డాక్టర్ కందాల లిల్లీ, ఎం పద్మావతి, గంటేల సునీత, యస్పి రాజు, మాదాసు స్వరూపరాణి, సూపరింటిండెంట్ సంజీవ్‌రెడ్డి, డాక్టర్ కన్నెకంటి వెంకటేశ్వర్లు, మైథిలి, తుమ్మల విజయదుర్గ, ఐనాల సైదులు, ఫిజికల్ డైరెక్టర్స్ వెంకట్రారెడ్డి, బాలసుందరం, ఇనోక్, భాస్కర్ గౌడ్, ఆదిబాబు, నిరంజన్, యల్ రమేష్, వంగా రవి, అల్లూరి వామన్, కె శ్రీధర్, శీలం క్రిష్టారెడ్డి, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, పూసపాటి సరోజ, సిహెచ్ కవిత, ప్రీతి, కుసుమ, హారీ నవీణ్, బి లక్ష్మ, జమ్ముల చంద్రశేఖర్, లక్ష్మ, రామకృష్ణ, రంగారావు, ప్రసాదరావు, రాజేశ్వరరావు, యస్కే పాషా తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

**ఒకరి మృతి, మరొకరికి గాయాలు**



**ప్రజాపక్షం/అశ్వాపురం:** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన అశ్వాపురం మండలం సీతారాంపురం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎటపాక మండలం చెందిన సాయి చరణ్ బైక్‌పై వెళ్తుండగా వెనుక నుండి ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సాయి చరణ్ అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. స్థానికులు ఇచ్చిన సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇందిరమ్మ సర్వేలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో కొన్ని గ్రామాలలో అధికార పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాబోవు పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తుందని సర్వేలో గ్రామకమిటీ సభ్యులు సర్వే చేయిస్తున్నారా అధికార పార్టీకి ఓటు వేయమని ప్రచారం చేస్తున్నారా అని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ అన్నారు. వారి పార్టీ కార్యాలయంలో ఈ రోజు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం లాగా సర్వే జరుగుతుంది ప్రచారం నిర్వహించి ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. ఇకనైనా ఇందిరమ్మ కమిటీల పేరుతో ప్రజల్లో సర్పంచి ఎంపీటీసీ ఎలక్షన్‌లో ఓట్లు వేస్తేనే మీకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పే మాటలు మానుకోవాలని, లేకపోతే కచ్చితంగా వీటిపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో అశ్వాపురం మండలం ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి వల్లేపోగు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోసం భారీ ర్యాలీ చేసిన టిఎన్‌టియూసి మిత్రపక్షాలు





**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఐటిసి పిఎస్‌పిడి పరిశ్రమలో జరగబోవు గుర్తిం పు సంఘ ఎన్నికల కొరకు ఖమ్మం కలెక్టరేట్ నందు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ నిర్వహించి సమావేశానికి టిఎన్‌టియూసి, మిత్రపక్షాలు భారీ కార్ కాన్వాయ్‌తో తరలి వెళ్లారు. 80కి పైగా కార్లతో కూడిన కాన్వాయ్‌ను టిఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర టిఎన్‌టియూసి ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, టిఎన్‌టియూసి రాష్ట్ర నాయకులు చావా మహేశ్వరరావు, బూర్గంపాడు మండల తెలుగుదేశం అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఐటిసి టిఎన్‌టియూసి అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ నాయకత్వంలో 300 మందికి పైగా కార్యకర్తలు ఖమ్మం తరలి వెళ్లారు. ఈ స్థాయిలో కార్యకర్తలు కార్ కాన్వాయ్ తరలి వెళ్లడంతో టిఎన్‌టియూసి, మిత్రపక్షాల గెలుపు తథ్యం అనే విషయం స్పష్టమవుతుంది.

## కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి



**ప్రజాపక్షం/కారేపల్లి :** కారేపల్లి మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో శనివారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ జిల్లా నాయకులు వై ప్రకాష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు ఝాన్సీలు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని కించపరుస్తూ నిండు పార్లమెంటులో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విమర్శించిన అమిత్ షాకు మంత్రిగా కొనసాగే అర్హత లేదని అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె నరేంద్ర, వజ్జా రామారావు, ముక్క సీతారాములు, ముండ్ల ఏకాంబరం, పిఓడబ్ల్యూ నాయకురాలు వై జానకి, ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు గుగులోత్ తేజనాయక్, ఎన్‌వి రాకేష్, ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి, వ్యవసాయ కార్మిక సంఘంమండల నాయకులు రేగళ్ల మంగయ్య, ఇల్లంగగి పిచ్చయ్య, పాసిని నాగేశ్వరరావు, అరెల్లి శ్రీరాములు, జడల నాగేశ్వరరావు, ధరావత్ సక్రు, శివ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుంది..

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా





**ప్రజాపక్షం/జూలూరుపాడు:** పేదవాడు ఉన్నంతవరకు ఎర్రజెండా వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటుందని, సిపిఐ పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని, అధికారం వున్నా లేకున్నా పేద ప్రజల పక్షాన సిపిఐ పని చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా అన్నారు. శనివారం జూలూరుపాడు మండల కౌన్సిల్ కార్యవర్గ సమావేశం, సీనియర్ నాయకులు ఎల్లంకి మధు నివాసంలో సిరిపురపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి ప్రభుత్వ సంస్థలను ప్రవేట్ పరం చేసి అంబానీ ఆదానిలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా వాడవాడల పార్టీ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని వారు పిలుపునిచారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ చంద్ర నరేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, ఎస్కే నాగుల్ మీరా, సిపిఐ నాయకులు గుడిమెట్ల సీతయ్య, షేక్ చాంద్ పాషా, కంచర్ల రాజు, కంపసాటి నాగేశ్వరరావు, బదుగు వీరస్వామి, వెంకటప్పయ్య, గార్లపాటి శివకృష్ణ, నిమ్మటూరి లచ్చయ్య, పవన్ దేవినేని రాము, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ సర్వే 25 నాటికి పూర్తి చేయాల్సిందే..



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ఈ నెల 25 లోపు పూర్తి చేయాల్సిందేనని ఖమ్మం ఆర్డీవో జి.నరసింహా రావు ఆదేశించారు. మండలంలోని మోటాపురం, రాజేశ్వరపురం, అమ్మగూడెం, కోనాయిగూడెం, కోర్లగూడెం గ్రామాలలో శనివారం సర్వే ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతీ ఇంటి యాజమాని కి అందుబాటులో ఉండేలా ఉదయం 7 గంటలకే క్షేత్ర స్థాయి కి వెళ్లి సమాచారం సేకరించాలని సూచించారు. సర్వే లను ఎంపీడీఓ, తహాశీల్దార్, యంఈవో లు ఎప్పటికప్పుడు పరవ్యేక్షణ చేయించాలని సూచించారు. చిన్న గ్రామాలలో సర్వే పూర్తైన సిబ్బంది ని మేజర్ పంచాయతీలకు కేటాయించి అదనపు లాగిన్ లు ఇచ్చి సర్వే ను శర వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ జె.మాణిక్యరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ అల్లం రవి, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టాన్ని స్వాగతిస్తూ పూర్వ వీఆర్‌వోల సంబురాలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్:** కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన భూభారతి చట్టం రెవెన్యూ చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిపోతుందని గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు తెలిపారు. ఈ చట్టంతో రాష్ట్రంలోని 50 లక్షల మంది రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన ఆర్‌వోఆర్ భూభారతి చట్టాన్ని స్వాగతిస్తూ ఖమ్మంలో విఆర్‌వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యంలో శనివారం సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉపేంద్రరావు మాట్లాడుతూ పదేళ్లుగా ధరణి వల్ల 50 లక్షల మంది రైతులు భూ బాధితులుగా మారి పెట్టుబడి సాయం అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతన ఆర్‌వోఆర్ భూభారతి చట్టంతో రైతులకు భూ హక్కులు కల్పించడంలో, భూ సమస్యలను పరిష్కరించడంలో స్థానికంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం అయ్యేలా చట్టం రూపొందించడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ వ్యవస్థ ద్వారా త్వరితగతిన సేవలను అందించేందుకు గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయుటకు గ్రామ రెవెన్యూ ఉద్యోగులను తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు షేక్ జానిమియా, వజ్జా రామారావు, దారవత్ భాస్కర్, నెల్లూరి లవన్‌కుమార్, శీలం వెంకటేశ్వర్లు, వాంకుడోత్ వెంకన్న, అంగోతు ఉపేందర్, చిన్న వీరభద్రం, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్షకు పిఆర్‌టియు మద్దతు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్:** సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు పిఆర్‌టియు రఘునాథపాలెం మండల శాఖ తరుపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పిఆర్‌టియు నాయకులు తెలిపారు. కలెక్టరేట్ వద్ద గల ధర్నాచౌక్‌లో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని పిఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు సోమ్లా నాయక్, మండలాధ్యక్షులు గుర్రం కేశవరావు, ప్రధాన కార్యదర్శి తూమాటి సైదబాబు, అసోసియేట్ అధ్యక్షులు ఎం. తిరుపతిరావు లు సందర్శించి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11 రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యా శాఖలో క్రమబద్ధీకరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులకు, కెజిబివి ఉపాధ్యాయులందరికీ పేస్కేల్ వర్తింపజేయాలన్నారు. ఎస్ఎస్ఏ, కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యను పిఆర్‌టియు ఎంఎల్సీ పింగలి శ్రీపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర జిల్లా బాధ్యులు లింగం సతీష్, వెంకటకిషోర్, నర్సింహారావు, జబ్బార్, చందన మహతి, సురేష్ గోపాల్, అరుణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామానుజన్ జయంతి



**ప్రజాపక్షం/కొణిజర్ల:** మండల పరిధిలోని సింగరాయపాలెం హైస్కూల్‌లో శనివారం గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ 127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకపూడి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. 6వ తరగతినుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ముగ్గులపటీలు, డ్రాయింగ్, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. గణితానికి సంబంధించిన వివిధరకాల భోధనాభ్యాస సామాగ్రిని తయారుచేశారు. ఈసందర్భంగా విజేతలకు బహుమతి ప్రధానం కార్యక్రమం సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీ నారాయణ మాట్లాడుతు వచ్చేమార్చినెలలో పదోతరగతి పరీక్షలు జరగనున్నాయని పిల్లలకోసం తల్లితండ్రులు సమయం వెచ్చించాలని అందుకు మనందరం కృషిచేయాలని అన్నారు. పోషకాహార దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు వారి తల్లితండ్రులు పలు వంటకాలను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో గణిత ఉపాధ్యాయురాలు సిహెచ్ వసంత, జి ప్రసాద్, ఆర్ వెంకటరామారావు, పి నాగమణి, వి కృష్ణమోహన్, టి రత్నసుశీలారాణి, మాధవి, పి శ్రీనివాసరెడ్డి, టి రామానుజాచార్యులు, బి జానకీరాణి, గడల భాస్కర్ రావు, ఎం రజనీ, టి దశరథ, కె వెంకట్రావు, బి రామాదాసు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా రాజీనామాచేయాలి



**ప్రజాపక్షం/కొణిజర్ల:** రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ, మేరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. మండల కేంద్రం కొణిజర్ల అంబేద్కర్‌సెంటర్‌లో శనివారం సిపిఎం నాయకులు అమిత్‌షాకు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు భారత రాజ్యాంగ నిర్మాత రాసిన హక్కుల ప్రకారం కేంద్రంలో అధికారంలో ఉన్న ఆయన అహంకారంతో అంబేద్కర్‌ను అవమానిస్తున్నారని విమర్శించారు. అందరు అంబేద్కర్ అంబేద్కర్ అని జపం చేస్తున్నారు ఆయన జపం చేస్తే ఏమొస్తుది దేవుని గుళ్లోకి వెళ్లి దేవుళ్లను దర్శించుకుంటే మోక్షం వస్తుందని అహంకారంతో మాట్లాడిన అమిత్‌షా తన పదవికి రాజానామాచేయాలని వారు డిమాండ్‌చేశారు. అమిత్‌షాను మంత్రివర్గంనుంచి తక్షణం బర్తరఫ్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్‌నాయకులు కొప్పుల కృష్ణయ్య, బోయినపల్లి శ్రీనివాసరావు, షేక్ అప్జల్, లింగాల దానయ్య, తేజావత్ హరిచంద్, బుర్రి గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఘనంగా గణిత దినోత్సవం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పేరవంచ, విజ్ఞాన్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించి, గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి, గణితాన్ని సులువుగా నేర్చుకునే విధానాన్ని విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులకు గణిత క్విజ్ , రామానుజన్ జీవిత చరిత్రపై రచన మరియు వకృత పోటీలను నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ మరియు పేరువంచ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు మాట్లాడుతూ రామానుజన్ కు అనంతమైన అంకెల గమనం తెలుసని మరియు అత్యల్పమైన జీవిత కాలంలోనే అంతులేని అద్భుతాలను గణితంలో సృష్టించడం తెలుసని అందుకే రామానుజన్ విశ్వమంతా విశాలమైన ప్రపంచ చరిత్రలో ఒక ప్రకాశవంతమైన నక్షత్రంగా మిగిలిపోయాడని, విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులు వివరించారు. గణితంలో ఎక్కువ మార్కులు సంపాదించిన వారు అత్యున్నత స్థానానికి వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరువంచ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ ,విజ్ఞాన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇస్మాయిల్, గణిత ఉపాధ్యాయులు శివ లతోపాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామం నందు గల జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల నందు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థి విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్ విద్యార్థులతో మాట్లాడగా విద్యార్థులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో మెనూ చార్జెస్ పెంచడంతో ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, నాణ్యమైన ఆహారంతో రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటున్నామని ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత శాస్త్ర ముగ్గుల పోటీ కార్యక్రమంలో విద్యార్థినిలు వేస్తున్న ముగ్గులను వీక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ కే మీరా సాహెబ్, ఓబిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు అరిగెల నరసింహారావు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# వరంగల్ ఆర్‌జెడి అధికారుల తీరు పట్ల ప్రజల ఆగ్రహం



**-ఆరోపణలు వచ్చిన మండలంలోని మళ్లీ ప్రధానోపాధ్యాయుడిగా పోస్టింగ్**
**-విద్యార్థుల భద్రత పట్ల అధికారులకు ఎంత పర్యవేక్షణ**

ప్రజాపక్షం/వైరా: విద్యాశాఖలో విద్యార్థుల పట్ల అధికారులకు ఎలాంటి పర్యవేక్షణ ఉందో ఎలాంటి పర్యవేక్షణ ఉండకూడదు అనేది ఇప్పుడు కొందరి అధికారుల తీరు బట్టి అర్థమవుతుంది. సాక్షాత్తు వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం నుండే విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించి ఫోక్సో ఎస్సీ ఎట్రాసిటితో పాటు పలు సెక్షన్‌ల కేసు నమోదు జైలుకు వెళ్లి వచ్చిన ఉపాధ్యాయుడు చావా శ్రీనివాసరావుకి మరల వైరా మండలంలో ప్రధానోపాధ్యాయుడిగా గన్నవరంలో పోస్టింగ్ ఇవ్వడం ఇప్పుడు మండలంలో జోరుగాచర్చ జరుగుతుంది. పాలడుగు పాఠశాలలో విద్యార్థినిల పట్ల అసభ్య ప్రవర్తనతో విద్యార్థినిల తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు పోలీస్‌స్టేషన్‌లో ఫోక్సో ఎస్సీ అట్రాసిటి కేసుతో పాటు పలు సెక్షన్‌ల క్రింద కేసు నమోదైంది. అప్పుడు పాలడుగు గ్రామంలో జిల్లా విద్యాశాఖ అధికారి కూడా విచారణ జరిపిన సందర్భం లేకపోలేదు. పలు సెక్షన్ క్రింద కేసు నమోదు చేసిన పోలీసులు రిమాండ్ కూడా తరలించారు. అయితే వరంగల్ ఆర్‌జెడి కార్యాలయంలో అధికారి చావా శ్రీనివాసరావుకు వైరా మండలంలోని ఉపాధ్యాయ ప్రధానోపాధ్యాయుడిగా పోస్టింగ్ ఇవ్వడంలో విద్యార్థిని, విద్యార్థినిల భవిష్యత్తు గురించి ఆలోచించకుండా అత్యుత్సాహం చూపి చెడు ప్రవర్తన కలిగిన ఉపాధ్యాయుడికి అండగా నిలిచారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్ళు ఇలాంటి ఉపాధ్యాయులకు మద్దతుగా ఉండటం కూడా మంచిది కాదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చావా శ్రీనివాసరావు గొల్లపూడి గ్రామంలో పనిచేసేసినప్పుడు విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో అక్కడ నుంచి పంపించారు. ఆ ఉపాధ్యాయుడు ప్రవర్తన ఎక్కడ సక్రమంగా ఉండదని పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి వరంగల్ ఆర్ జెడి కార్యాలయం నుండి వైరా మండలంలో ప్రధానోపాధ్యాయుడిగా చావా శ్రీనివాసరావుకు పోస్ట్ ఇవ్వడం వెనక పెద్ద ఎత్తున చేతులు మారాయి అనే ఆరోపణలు పలు వినిపిస్తున్నే ఉన్నాయి. ఉత్తమ పౌరుడిని ఉత్తమ వ్యక్తులను తయారు చేసేది ఉపాధ్యాయులే. అలాంటి ఉపాధ్యాయులు తప్పుగా ప్రవర్తించినప్పుడు కఠినశిక్షలు విధించాలి తప్ప ఎక్కడైతే ఏ మండలంలో అయితే నన్ను సస్పెండ్ చేశారో అదే మండలంలో అయితే నన్ను సస్పెంట్ చేశారో అదే మండలంలో నాకు పోస్టింగ్ కావాలని అడిగితే ఇవ్వడం అంటే దీని వెనుక అంతరమేమిటో ఒకసారి అధికారులు ఆలోచించుకోవాలి. సమాజంలో మనం అంటూ ఒక గౌరవంగా బ్రతకాలి అన్నా మంచి ఉద్యోగం సంపాదించాలి అన్న మంచి పేరు తెప్పించుకోవాలన్నా దానికి పునాది పాఠశాల ఉపాధ్యాయులే. ఇప్పటికైనా అధికారులు విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న అధికారులకు ఎప్పటికి గుర్తుండిపోయేలా శిక్షలు విధించాలని ప్రజలు కోరుతున్నారు.

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

**-మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవాలి**
**-సిపిఎ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**





ప్రజాపక్షం/వైరా: భారత పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్‌షాకు కేంద్ర హోంమంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదని, తక్షణమే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం వైరా పట్టణ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక రింగు రోడ్డు సెంటర్ న ఉండి అంబేద్కర్ విగ్రహం వరకు అంబేద్కర్ చిత్రపటాలు చేబూని అమిత్‌షా ఖబడ్దార్, అంబేద్కర్ జిందాబాద్, రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై తిరస్కార స్వరంతో వ్యంగంగా అమిత్‌షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందని, బిజెపి మనువాద ధోరణి మరోసారి పార్లమెంటు సాక్షిగా బయట పడిందన్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా పార్లమెంటు ప్రతిష్ఠను, రాజ్యాంగ విలువలను అగౌరవపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్‌షా తన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. అమిత్‌షా వాఖ్యాలు అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అనగారిన ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని దేశాన్ని రక్షించుకోవాలని, దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేస్తూ విద్వేషాలకు కారకుడైన అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేసి మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, పట్టణ, రూరల్ నాయకులు బొంతు సమత, గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, హరి వెంకటేశ్వరరావు, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్‌రావు, పారుపల్లి కృష్ణారావు, మల్లెంపాటి రామారావు, గుమ్మా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



ప్రజాపక్షం/వైరా: వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఎంతో ఘనంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా యేసుక్రీస్తు జన్మించినటువంటి పశువుల పాకను ఏర్పాటు చేసి బాల యేసును అందులో కూర్చొండబెట్టారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా విద్యార్థులు యేసుక్రీస్తును స్తుతించుతూ పాటలు పాడి నృత్యాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాంతాక్లాజ్ ప్రధాన ఆకర్షణగా నిలిచి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ మాట్లాడుతూ మనం తెలిసి తెలియక చేసిన పాపాలను క్షమించడానికి ఈ భూమి మీద అవతరించిన శక పురుషుడు ఏయేక్రీస్తు డిసెంబర్ 25, క్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకొని మనం క్రిస్మస్ పండుగ శాంతి సంతోషం, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని, సాటి మనిషిపై దయ, కరుణ, జాలి కలిగి ఉంటూ మన జీవనాన్ని కొనసాగించాలి ఆయన బోధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఆయన చూపెట్టిన మార్గంలో నడుస్తూ ఆదర్శంగా జీవించాలని హితవు పలికారు. నిన్ను ఎలాగైతే ప్రేమించుకుంటున్నావో అదేవిధంగా నీ పొరుగు వారిని కూడా ఎలాంటి తారతమ్యాలు లేకుండా నువ్వు వారిని ప్రేమించాలని మనిషి మానత్వంతో మసిలితే మహా పురుషుడుగా మారతాడని యేసుక్రీస్తు నిరూపించడం జరిగిందని, ప్రతి విద్యార్థి కూడా సాటి వారిపై మానవత్వాన్ని ప్రదర్శించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యోగాతో ఏకాగ్రత సాధించవచ్చు



ప్రజాపక్షం/వైరా: విద్యార్థులు యోగాతో ఏకాగ్రత సాధించవచ్చునని అధ్యాపకులు, యోగా శిక్షకుడు గుజ్జురు శ్రీనివాస్ తెలిపారు. అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన ధ్యాన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ధైర్యం పొందడానికి ప్రతిరోజు కొంత సమయం యోగా శిక్షకు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా యోగాకు సంబంధించిన అనేక నియమాలను విద్యార్థులకు తెలియజేసి విద్యార్థులు చేత ధ్యానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నవీనజ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల జీవన విధానంలో యోగా భాగం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే




ప్రజాపక్షం/వైరా: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లో అసెంబ్లీ కార్యాలయం సిఎం పేసిలో వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కలిసి వైరా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల గురించి వినతిపత్రం అందించి వాటిని వివరించారు. ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైరాలో రైతు సదస్సు బహిరంగ సభలో వైరా మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు రూ.100కోట్లకు ప్రతిపాదనను పంపించమని చెప్పారు. రూ.100కోట్ల అభివృద్ధి పనుల జాబితాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందించి త్వరగా నిధులు మంజూరు చేయాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.100కోట్లు మంజూరు చేస్తున్నందుకు వైరా నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పేర్కొన్నారు.

# వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో అర్చకులు తెల్లవారు జాము నుండి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతాలతో సర్వంగాభిషేకం, సహస్ర నామార్చన తదితర పూజా కార్యక్రమాలు అంగరంగవైభవంగా జరిపారు. పెద్ద ఎత్తున మహిళలు పొంగళ్లు చేసి స్వామి వారిని నివేదన చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అలివేలు మంగా, పద్మావతి అమ్మవార్లను పల్లకిసేవతో గోవింద నామస్మరణ మధ్యన నిత్య కళ్యాణం వేదిక వద్దకు తీసుకువచ్చి అంగరంగ వైభవంగా నిత్య కళ్యాణం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, సోమయ్య, కృష్ణప్రసాద్, వేద పండితులు విజయకృష్ణ, అర్చకులు మురళీమోహన్‌శర్మ, రాజీవ్‌శర్మ, సుదర్శనశాస్త్రిమూర్తి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# బావిలో పడ్డ మేక పిల్లను కాపాడబోయి బాలుడు మృతి



ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : నిరుపేద కుటుంబంలో పుట్టి జీవన గమనం కోసం మొదటి నుండి మేకలు కాచుకుంటూ జీవనం సాగిస్తున్న మేకల కాపరి బాలుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొక్కిరేణి గ్రామానికి చెందిన గద్దల నాగచైతన్య 17 ప్రతిరోజు లాగానే శనివారం మేకలు కాసుకుంటూ ఉండగా వినాయక పిల్ల బావిలో పడగా మేకపిల్లను వెలికి తీసే క్రమంలో ప్రమాదవశాత్తు నాగచైతన్య బావిలో జారిపడి నీట మునిగాడు నాగచైతన్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలానికి ఎస్ఐ కూచిపూడి జగదీష్ సిబ్బందితో కలిసి వెళ్లి జరిగిన తీరును పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు నాగచైతన్య తండ్రి గద్దెల ఉపేందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గద్దెల ఉపేందర్ రేణుక దంపతులకు ముగ్గురు కుమారులు కాగా పెద్ద కుమారుడు అకాల మృతి చెందడం కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

# అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ ను శనివారం మండల కేంద్రంలో దగ్ధం చేశారు. కేవీపీఎస్ జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడారు. భారత ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు బట్టపోతుల ప్రకాశం, కేవీపీఎస్ నాయకులు మల్లేశ్వరరావు, పెద్దపాక భాస్కర్, పొట్టపింజర స్టాలిన్, పి.బిక్షం, దాస్, మల్లికార్జున్, చిలకబత్తిని వీరబాబు, రాంబాబు, రవి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరు హామీల అమలు కోసం దశలవారీ ఆందోళన




-15 తీర్మానాలు .... 525 మంది ప్రతినిధులు
23న రుణమాఫీపై కలెక్టరేట్ వద్ద ధర్నా
-మీడియా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా

ప్రజాపక్షం/ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీల అమలు కోసం దశల వారీ ఆందోళన చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. రుణమాఫీపై ప్రభుత్వ విధానం సరికాదని ఖమ్మం జిల్లాలో 1.25 లక్షల మందికి రుణమాఫీ చేయలేదని తక్షణ రుణమాఫీ కోరుతూ ఈనెల 23న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేయనున్నట్లు ఆయన తెలిపారు. రెండు రోజుల పాటు సత్తుపల్లిలో జరిగిన సిపిఎం జిల్లా మహాసభల వివరాలను శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. 525 మంది ప్రతినిధులు హాజరయ్యారని మొత్తం 15 తీర్మానాలను ఆమోదించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కోసం దశల వారీ పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. 21 రంగాల నుండి 28 మంది చర్చల్లో పాల్గొన్నారని మహాసభల్లో 11 మందిని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, 42 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. సాగునీటి రంగ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాడుతుందని తెలిపారు. 20 ఏళ్ల క్రితమే గోదావరి జలాల కోసం పోరాటం చేసిన సిపిఎం ఇప్పుడు సీతారామ సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని ప్రాజెక్టు వ్యయం పెరుగుతుంది తప్ప సీతారామ పూర్తి కావడం లేదని ఆయన ఆరోపించారు. 1500 ఎకరాల భూసేకరణ జరగాల్సి ఉందని 4,500 ఎకరాలు పంట కాలువల కోసం సేకరించాల్సి ఉందని వీటన్నింటిని త్వరితగతిన పూర్తి చేసి 2026 ఆగస్టు నాటికైనా పూర్తి చేయాలని ఆయన కోరారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు పరిష్కారం చూపాలని మహాసభలో తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. జీవో ఇచ్చి భూమిని కేటాయించిన ఎందుకు పంపిణీ చేయడం లేదో అర్థం కావడం లేదని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యకు దశల వారీ ఆందోళనను చేపడతామని ఆయన తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు మండల నియోజక వర్గ కేంద్రాలలో కూడా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని నున్నా కోరారు. జిల్లాలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను నెలకొల్పాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి రూ. 4016 ఇవ్వాలని దాని అమలు కోసం సిపిఎం పోరాడుతుందన్నారు. సంక్షేమ రంగానికి సంబంధించి హాస్టళ్లలో వసతులు లేవని వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను విడుదల చేయాలని ఆయన కోరారు. అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ సిపిఐ, కాంగ్రెస్, మాస్‌లైన్ పార్టీలతో కలిసి ఆదివారం ఆందోళన చేయనున్నట్లు నున్నా నాగేశ్వరరావు తెలిపారు. మీడియా సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై. విక్రం, మాదినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాపక్షం/నేలకొండపల్లి : ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 25వ తేదీన ప్రపంచమంతా నిర్వహించు కునే క్రిస్టమస్ కు సాదృశ్యంగా ముందు రోజులలో నిర్వహించుకునే సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం రాత్రి మండలంలోని భైరవునిపల్లి గ్రామంలో మల్లెబోయిన ఉపేందర్ గృహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రదర్ యం.పాల్ బసవయ్య క్రీస్తు జననం గురించి వాక్య సందేశమిచ్చారు.అనంతరం ఏసు క్రీస్తు జననాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి చిన్నలు, పెద్దలు క్యాండిల్స్ వెలిగించి క్రీస్తు జననాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ టి.శాలేంరాజు, బ్రదర్ డేవిడ్ రాజు, క్రిష్ణవర ప్రసాద్, మార్క్ గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆహారోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/నేలకొండపల్లి : ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఆహారోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని వివిధ పాఠశాలలో కార్యక్రమం ను నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తంగా సమావేశం ను నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇళ్ల వద్ద నుంచి వివిధ వంటకాలు వండి తీసుకొచ్చారు. పాఠశాలలో ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు అంతా కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. వంట తయారీ విధానాలను తల్లులతో వివరాలను చెప్పించారు. మండలం లోని కట్టుకాచారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రామదాసు, ఇటిక్యాల సురేష్, ఎన్.కళ్యాణి, భానుమతి, పేరెంట్స్ శ్రీలక్ష్మి, సత్యవతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు. మండలం లోని పలు పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి



-ఎస్‌కె జానిమియా
-నగరంలో విస్తృత ప్రచారం

ప్రజాపక్షం/ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఈనెల 26న జరిగే సిపిఐ 100 ఏళ్ల ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా కోరారు. నగరంలోని వన్‌టౌన్ ఏరియాలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాట ఘట్టాలను తెలియజేస్తూ వార్షికోత్సవ సభకు తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా కంపసాటి వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో జానిమియా మాట్లాడుతూ ఖమ్మంలో పోరాటాలకు దిక్సూచిగా సిపిఐ నిలిచిందన్నారు. ఖమ్మం నగరంలోని పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. 99 సంవత్సరాలను పూర్తి చేసుకుని సిపిఐ 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా 26వ తేదీ పాత ధర్నా చౌక్ నుంచి వేలాది మందితో ప్రదర్శన ఉంటుందని తెలిపారు. 100 సంవత్సరాలకు గుర్తుగా 100 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లు ప్రదర్శన అగ్రభాగాన నిలుస్తారన్నారు. డప్పు, కోలాట దళాలతో ప్రదర్శన సాగుతుందన్నారు. 11 గంటలకు భక్తరామదాసు కళాక్షేత్రంలో సభ జరుగుతుందని సభలో సిపిఐ కేంద్ర, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, నాయకులు మాలకొండయ్య, మాదుగుల నాగేశ్వరరావు, నర్సింహారావు, శ్రీనివాసరావు, రమణ, బ్రహ్మం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పశు సంపదతో ఆర్థికస్వావలంభన సాధించాలి

ప్రజాపక్షం/నేలకొండపల్లి: రైతులు పశు సంపదతో ఆర్థిక స్వావలంభన సాధించాలని చెరువు మాధారం పశు వైద్యశాల వైద్యాధికారి సాహిత్య పేర్కొన్నారు. మండలం లోని గువ్వలగూడెం లో శనివారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం మరియు దూడల ప్రదర్శన విజయవంతమైంది. బలంగా ఉన్న దూడల కు చెందిన రైతులకు బహుమతులు ప్రధానం చేశారు. 45 పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందు ను త్రాగించారు. 20 పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...గోపాల మిత్ర సేవలు గ్రామీణ ప్రాంతాలలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాడి పట్ల రైతులు జాగ్రత్తలు పాటించి మంచి పాల దిగుబడి సాధించాలని సూచించారు. పల్లెల్లో క్షీర విప్లవం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్వైజర్ జె.శంకరయ్య, గోపాలమిత్రలు నరసింహారావు, పాండురంగయ్య, తాజ్పాషా, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రామారావు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు సమగ్రంగా సేకరించాలి

ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుడి వివరాలు సేకరణ పకడ్బందీగా ప్రతి విషయాన్ని పారదర్శకంగా ఎలాంటి లోపాలకు తావు లేకుండా వివరాలు సేకరించాలని ఖమ్మం ఆర్డీవో నరసింహారావు పేర్కొన్నారు. మండల మండల పరిధిలోని కొక్కిరేణి, ఎర్రగడ్డ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తు దారుడి వివరాలు సేకరణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్ కు తగు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన ప్రతి పేదవాడికి గూడును కల్పించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ముఖ్యంగా మొదట విడతలో నిరుపేదలను గుర్తించేందుకు మొబైల్ యాప్ ను ప్రారంభించిందని దీనిలో దరఖాస్తుదారిడి వివరాలు ఎంతో పకడ్బందీగా సేకరించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయం కల్లా మండలంలోని 40 గ్రామపంచాయతీలో వివరాలు సేకరించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా ఉన్న సమయ భావాన్ని పాటించకున్నా వెంటనే చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి.వి రామకృష్ణ, ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్, ఎంపీఓ సూర్యనారాయణ, కార్యదర్శిలు భవ్య, మాధవి పాల్గొన్నారు.



# గురుకుల ప్రవేశాలు దరఖాస్తు చేసుకోండి

ప్రజాపక్షం/నేలకొండపల్లి: 202526 విద్యా సంవత్సరం లోని గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని నేలకొండపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ యం.పద్మావతి సూచించారు. శనివారం తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. నాణ్యమైన విద్య ను అందిస్తూ, వారిలో సహజ సిద్ధమైన నైపుణ్యాలను వెలికితీస్తూ, సవాళ్ల ను ఎదుర్కునేందుకు సిద్ధం చేసేందుకు గురుకులాలు ఉన్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాల లో 5వ తరగతి లో ప్రవేశం కోరకు ఈ నెల 21 నుంచి ఫిబ్రవరి 1, 2025 వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి కి బదులు వేరే వారి ఫోటోలు పెట్టి దరఖాస్తు చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పోరాటాలే సమస్యలకు పరిష్కారం : రాయల

ప్రజాపక్షం/ఖమ్మం : విద్యార్థి పోరాటాలే సమస్యలకు పరిష్కార మార్గమని పిడిఎస్‌యు పూర్వ నాయకులు రాయల రవికుమార్ తెలిపారు. సమాజ మార్పు కోసం విద్యార్థులు పోరాటాలు చేస్తూ ప్రజలను చైతన్య పర్చాలని ఆయన కోరారు. శనివారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పిడిఎస్‌యు జనరల్ బాడీ సమావేశంలో రాయల రవికుమార్ మాట్లాడుతూ విద్యా రంగ సమస్యల పరిష్కారంలో అధికార పార్టీలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. విద్యా రంగాన్ని విస్మరిస్తే కేసిఆర్‌కు ఏ పరిస్థితి ఎదురైందో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అదే పరిస్థితి ఎదురవుతుందన్నారు. ఖమ్మంజిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటుకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ హామీని నిలబెట్టుకోవాలని అందుకు ముగ్గురు మంత్రులు కృషి చేయాలని రవికుమార్ సూచించారు. సంక్షేమ రంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇది సరికాదన్నారు ఈ సమావేశంలో పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, బి. వెంకటేష్, నాయకులు వినయ్, శ్రీకాంత్, పృథ్వీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి చేశాం..అప్పుల పాలయ్యాం...

-బిల్లులు చెల్లించండి మహాప్రభో
-మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆవేదన

ప్రజాపక్షం/అశ్వాపురం: మొండికుంట గ్రామ పంచాయితీలో గ్రామ పంచాయితీ నిధులతో ప్రజల కోరిక మేరకు మట్టి రోడ్డును సీసీ రోడ్డగా నిర్మాణం చేసి ఎంబి రికార్డు అయిన ఏడాదిన్నర అవుతున్నా ప్రభుత్వం నిధులు ఇవ్వక గ్రామ పంచాయితీ ఈ రోజు వరకు బిల్లులు చెల్లించడం లేదని మొండికుంట మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు మర్రి మల్లారెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో రోడ్డు నిర్మాణం జరిగినపుడు బిల్లులు తీసుకుందామనుకుంటే గ్రామ పంచాయితీలో సాధారణ పరిపాలన నిధులు ఉండాలని ఆ రోజు బిల్లులు తీసుకోలేదు. ఈరోజు బిల్లులు ఇవ్వడం లేదు. అలాగే గ్రామ పంచాయితీలో ఎస్‌డిఎఫ్ కింద 60లక్షలతో మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా వేసి గ్రామాన్ని అభివృద్ధి చేస్తే అప్పటి ప్రభుత్వం సాధారణ ఎన్నికల కోడ్ వలన బిల్లులు చెల్లించలేదు. ఈ నూతన ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా బిల్లులు చెల్లించక పోవడం దురదృష్టకరమని, గ్రామాల్లో చేసిన అభివృద్ధి ప్రభుత్వానికి కనబడుటలేదా అని అడుగుతున్నాం, సత్వరమే గ్రామ పంచాయితీ బిల్లులు, ఎస్‌డిఎఫ్ బిల్లులు చెల్లించాలని కోరుతున్నామని అన్నారు.